క్లుప్తంగా

బీఆర్‌ఎస్ నుంచి ముగ్గురి సస్పెన్షన్



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య

మోటకొండూర్: బీఆర్‌ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, బాల్ద సిద్దులును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భూమండ్ల సుధీర్ సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి బాలయ్య, పన్నాల అంజిరెడ్డి, మల్గ గౌరయ్య, బాల్ద లింగం, కొల్లూరి మల్లేష్, అనంతుల జంగారెడ్డి, బురాన్, మోహన్ తదితరులు ఉన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న నాగభూషణం

వలిగొండ : గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ బొమ్మగాని నాగభూషణం అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన గీత పనివారల సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలగోని సత్యనారాయణ, చాపల అంజయ్య , పబ్బు యాదగిరి, గాజుల యాదగిరి, ఎర్ర రమేష్, పందుల యాదగిరి, గాదెగాని మాణిక్యం, బత్తిని నరేష్ ,పుట్ట రమేష్,మెరుగు మల్లేష్, బొడిగే సుదర్శన్, ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

గుండాల : ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

జూలురులో విషాదఛాయలు



మెట్టు సత్తయ్య మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు వెళ్లిన మండలంలోని జూలురుకు చెందిన మెట్టు సత్తయ్య గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయం ఎంతో ఉత్సాహంతో సభకు వెళ్లిన సత్తయ్య శవమై ఇంటికి రావడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. అతడి మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు, బంధువులు బోరున విలపించారు. మృతుడికి ఏడాదిన్నర క్రితమే బైపాస్ హార్ట్ సర్జరీ అయ్యిందని తెలిసింది. మృతుడికి భార్య, వివాహితులైన ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

సభలో తప్పిపోయిన బాలుడి అప్పగింత

భువనగిరిటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభలో తప్పిపోయిన బాలుడిని పోలీసులు గుర్తించి తల్లికి అప్పగించారు. వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణానికి చెందిన అక్షిత్(11) తన తల్లితో కలిసి సభకు వచ్చాడు. సభ అనంతరం ప్రధాన గేటు వద్ద ఒంటిరిగా ఏడుస్తూ కానిస్టేబుల్ నాగరాజుకు కన్పించాడు. కానిస్టేబుల్ బాలుడి చేరదీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లి ఫొన్ నెంబర్ చెప్పడంతో తల్లికి ఫోన్ చేసి బాలుడిని అప్పగించాడు.

స్వామిగౌడ్‌కు నివాళి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి భర్త స్వామిగౌడ్ సోమవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేర్వేరుగా స్వామిగౌడ్ మృతి దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నగదు పట్టివేత

అడ్డగూడూరు : ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల పరిధిలోని చిర్రగూడూరు– తొర్రూర్ హైవేపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో తొర్రూర్ మండలానికి చెందిన సముద్రాల రాములు వద్ద రూ. 50,500 పట్టుబడగా పోచంపల్లి మండలానికి చెందిన రామావత్ బాసు వద్ద రూ. 51, 000 నగదు పట్టుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనందున సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

వంతెన నిర్మించారు.. అప్రోచ్ రోడ్డు మరిచారు



కక్కిరేణి వద్ద ఆసీఫ్‌నహర్ కాలువపై నిర్మించిన వంతెన

- ఆరేళ్ల క్రితమే పూర్తయిన ఆసీఫ్‌నహర్ బ్రిడ్జి
- అప్రోచ్‌రోడ్డు నిర్మించకపోవడంతో వినియోగంలోకి రాని వైనం
- ప్రజలకు తప్పని ఇబ్బందులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి సమీపంలో ఆసీఫ్‌నహర్ కాలువపై రూ.1.90కోట్లతో నిర్మించిన వంతెన పూర్తయినప్పటికీ వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు నిర్మించ లేదు. వంతెనకు ఇరువైపులా సమాధులు ఉండడంతో అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. దీంతో ఆరేళ్లుగా వంతెన నిరుపయోగంగానే ఉంటుంది.

రాకపోకలకు ఇబ్బందులు

రామన్నపేట మండలకేంద్రం నుంచి జనంపల్లి ఇస్కిళ్ల, కక్కిరేణి గ్రామాల మీదుగా ఎన్నారం వరకు బీటీరోడ్డు కలదు. కక్కిరేణి–ఎన్నారం గ్రామాల మధ్య ఆసీఫ్‌నహర్ కాలువపై నిజాంపాలనలో నిర్మించిన వంతెన శిథిల దశకు చేరడంతో పాటు వంతెన ఇరుకుగా ఉండి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దీంతో 2016లో నూతన వంతెన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖ నుంచి రూ. 1.90కోట్లు మంజూరు చేసింది. 12 మీటర్ల వెడల్పు, 43 మీటర్ల పొడవుతో నాలుగు కానాలతో వంతెనను నిర్మించారు. వంతెనకు ఇరువైపులా సమాధులు ఉండడంతో అప్రోచ్‌రోడ్డును నిర్మించలేదు. సమాధుల నిర్మాణానికి స్థలం కేటాయించడం, పరిహారం చెల్లింపు విషయంలో అధికారులు చొరవ చూపకపోవడంతో అప్రోచ్‌రోడ్డు నిర్మాణానికి అడుగులు పడలేదు. దీంతో కోట్లు పెట్టి నిర్మించిన వంతెన నిరుపయోగంగా ఉంది. శిథిలదశలో ఉన్న పురాతన వంతెన నుంచే ప్రస్తుతం రాకపోకలు సాగుతున్నాయి.

ఉపయోగంలోకి తీసుకురావాలి



సుమారు రూ. 2కోట్ల వ్యయంతో వంతెన నిర్మించారు. అప్రోచ్ రోడ్డు మాత్రం వేయలేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి వంతెనను ఉపయోగంలోకి తీసుకు రావాలాని కోరుతున్నాం.

– వేముల సైదులు, సామాజిక కార్యకర్త

ప్రతిపాదనలు పంపించాం

అప్రోచ్‌రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న సమాధులను మరో చోటుకు తరలించి నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపడం జరిగింది. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

– పి.రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ, రామన్నపేట

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



యాదగిరిగుట్ట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం మోటకొండూర్ మండలం చాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సిలివేరు సతీష్, శనిగారం నరేష్, దేవళ్ల ఎలేందర్, గుండాల మండలం సీతారాంపురం నుంచి బిరుదు సత్యనారాయణ, ఆడేపు అశోక్, బొడిగే సతీష్, నోముల సోంమల్లేష్‌లతో పాటు పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకల జనుల ఆమోదయోగ్యంగా 2023 ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్గ సిద్దులు, యూత్ కార్యదర్శి కంకటి నరేష్‌గౌడ్, పీఏసీఎస్ వంటిపల్లి డైరెక్టర్ ఎండీ మహమూద్, చాడ యూత్ అధ్యక్షులు బెజ్జరబోయిన సతీష్, మండల అధ్యక్షులు ఖలీల్, ఎంఏఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, జెడ్పీటీసీ కొలుకొండ రాములు, గ్రామశాఖ అధ్యక్షులు మాటూరి కాశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బొమ్మిరెడ్డి మల్లారెడ్డి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఆలేరురూరల్ : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన చింతల మహేష్, తోక హరీష్, వికాస్, వినోద్, సాయి, ఆలేటి విక్రం, బన్ని, నరేష్, కరుణాకర్‌లు సోమవారం బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరక్టర్ అడెపు బాలస్వామి, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మార్కెట్ కమిటీ డైరక్టర్ పత్తి వెంకటేష్, సీసా సత్యం, అంజన్‌కుమార్, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, బింగి గణేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామానికి చెందిన 100మంది నాయకులు సోమవారం ఆయన నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డబోయిన లక్ష్మీనర్సయ్య, జింక నరేందర్, బాణాల బాల్ నర్సింహ, బుడిగె ప్రభాకర్, ఈగల బాల్‌రాజ్, పిట్టల శ్రీనివాస్, దాసరి మహేష్, ఊదరి శ్రీకాంత్, బాణాల నగేష్, లావణ్య, లత, పల్లే కృష్ణ, సాయి, ఇటికాల మాలతి పాల్గొన్నారు.

ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



యాదగిరిగుట్ట : ప్రచారం నిర్వహిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కానుగు బాలరాజ్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, ఉపసర్పంచ్, దుంబాల సురేఖ, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరులో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వట్టిపల్లి రాజు, కూళ్ల నర్సింహులు అన్నారు. ఆలేరు మండలం బాహదూర్ పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సిద్దిమల్లయ్య, కూళ్ల సిద్దులు, శ్రీనివాస్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు వగల భిక్షపతి, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు చిమ్మి సత్యనారాయణ, నాయకులు సోమరాజు, అంజయ్య, నర్సింహులు, బయన్న, పురుషోత్తం, సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూదగాని రామచంద్రయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చందు, అజయ్, కొరుటూరి సతీష్, పేరపు స్వామి, వెంకటేష్, స్వామి, కర్ణాకర్, సత్తయ్య, సోమయ్య, గణేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని చోక్లాతండాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను వివరించారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ధానవత్ భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, వెంకటేశ్‌నాయక్, వినాయక్, భాను నాయక్, గణేశ్‌నాయక్, పిక్లానాయక్, విజయ్, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో బీర్ల అయిలయ్య పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ప్రచార రథానికి పూజలు చేసి, ఆరు గ్యారంటీ పథకాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో పలు దుకాణాల్లో తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది

- పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి



పత్తి తీస్తున్న యువతులతో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలతో బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలను కాపీ కొట్టి మేనిఫెస్టోగా సీఎం కేసీఆర్ ప్రకటించారని విమర్శించారు. ఓట్ల కోసమే సీఎం కేసీఆర్ కొత్త నాటకాలు ఆడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలను గద్దల్లా తన్నుకుపోతున్న బీఆర్‌ఎస్ నేతలను ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్, నాయకులు గూడూరు వెంకట్‌రెడ్డి, ఏదుళ్ల అరవింద్‌రెడ్డి, బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య, మాదగోని శేఖర్, నల్లంకి వెంకట్, పాలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, ఢిల్లీ చంద్రకళ, అబ్బాస్‌బేగం, గుండు వెంకటేశం, నర్సింహ, సప్పిడి లింగారెడ్డి, నల్ల నర్సింహ, రాచకొండ భార్గవ్, నాగరాజు, ముద్దం రాజేష్, సుర్వి రాజు, అంజిరెడ్డి, వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని పాదరాజు వెంకటరామారావు దేశపాండ్య స్మారక విద్యాలయంలో 1998–99 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం పట్టణ శివారులోని వివేరా హోటల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం విద్యాబోధనలు చేసిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, విక్రమ్, పావని, వెంకటేశ్వర్లు, సతీష్, జైనులుద్దీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఈ నెల 15వన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి ఎన్నికల కోడ్ ఉల్లఘించిన వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లఘించిన వారిపై త్వరలోనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

వలిగొండ : కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎంపీపీ నూతి రమేష్, బూత్ స్థాయి మండల ఇన్‌చార్జ్ కుంభం శ్రీరాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపురం ముద్దాపురం, చిత్తపురం, వేములకొండ, ఆరూర్ గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, పల్సం సతీశ్, బెలిదె సునీత నాగేశ్వర్, వెంకటేశం, పల్లెర్ల సుధాకర్, బత్తిని సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

నలంద డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విష్ణుకుమార్, బత్తుల శంకరయ్య, రాజశేఖర్, దుర్గయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'గొంగిడి సునీతపై విమర్శలు చేస్తే తరిమికొడతాం'



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: ఆలేరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డిపై విమర్శలు చేస్తే తరిమికొడతామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గొంగిడి సునీతను రాజకీయంగా ఎదుర్కోలేకనే బీర్ల అయిలయ్య వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, దాతారుపల్లి ఎంపీటీసీ కాల్నె అయిలయ్య, గునగంటి బాబురావుగౌడ్, కవిడే మహేందర్, ఎరుకల హేమేందర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్ల వెంటే బతుకమ్మల నిమజ్జనం

రాజాపేట : వర్షాభావ పరిస్థితులకు అద్దం పడుతోంది ఈ చిత్రం. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో చాలా చోట్ల చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయి. దీంతో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి నీరు కరువైంది. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని రేణికుంట గ్రామంలో మూడు రోజుల క్రితం మహిళలు ఎంగిలి పువ్వు బతుకమ్మ ఆడారు. స్థానిక చెరువులో నీరు లేకపోవడంతో బతుమ్మలను రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు.



రోడ్డు పక్కన వదిలేసిన బతుకమ్మలు

గురుకుల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న డీఈఓ నారాయణరెడ్డి

భువనగిరి: గురుకులాల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించే అవకాశం ఉందని యాదాద్రి భువనగిరి డీఈఓ కె. నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించిన 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. అనతరం ఓఎస్‌డీ పి. శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 32 క్రీడా అకాడమీలను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్, స్పోర్ట్స్ మీట్ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

విజేతల వివరాలు..

- అండర్–14 కబడ్డీలో మోత్కూరు, ఖోఖోలో మిర్యాలగూడ, టెన్నికాయిట్ డబుల్ విభాగంలో నకిరేకల్, చెస్ సింగిల్‌లో మిర్యాలగూడ గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. మిర్యాలగూడ గురుకుల పాఠశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలించింది.
- అండర్–17 కబడ్డీలో నకిరేకల్, ఖోఖోలో మిర్యాలగూడ, వాలీబాల్‌లో అనుముల, బాల్ బాడ్మింటన్‌లో మిర్యాలగూడ, హ్యాండ్‌బాల్‌లో జనగామ, ఫుట్‌బాల్‌లో చండూరు, చెస్‌లో మిర్యాలగూడ, క్యారమ్స్ డబుల్స్‌లో మిర్యాలగూడ గురుకుల పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు.
- అండర్–19 కబడ్డీలో మిర్యాలగూడ, ఖోఖోలో మిర్యాలగూడ, వాలీబాల్‌లో రాజాపేట, బాల్ బాడ్మింటన్‌లో మిర్యాలగూడ, హ్యాండ్‌బాల్‌లో ఘనపూర్, ఫుట్‌బాల్‌లో చండూరు, టెన్నికాయిట్‌లో చివ్వెంల, క్యారమ్స్ డబుల్స్‌లో ఘనపూర్ గురుకులాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా.. ఓవరాల్‌గా చాంపియన్‌గా మిర్యాలగూడ గురుకుల విద్యార్థులు నిలిచారు.

ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు



బైపాస్ రోడ్డులో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

భువనగిరి క్రైం / భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ఉన్నందున ఆదివా రం ఆర్టీసీ బస్సుల దారిని మళ్లించారు.ఎల్లమ్మ గుడి వద్ద, నల్లగొండ రోడ్ బైపాస్ బ్రిడ్జి, రాయగిరి నుండి దారి మళ్లించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సీఎం కేసీఆర్ సభ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలను పోలీసులు బంద్ చేయించారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన వల్లపు అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతుంది. సోమవారం చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.

మేనిఫెస్టోపై అన్ని వర్గాల నుంచి హర్షం : దూదిమెట్ల

భువనగిరిటౌన్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర షీప్స్, గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ సోమవారం సీఎం కేసీఆర్‌కు వివరించారు. భువనగిరి సభకు హాజరైన సీఎం కేసీఆర్‌ను హెలిప్యాడ్ వద్ద కలిసి మేనిఫెస్టోపై ప్రజల అభిప్రాయాలను వివరించారు.



సీఎం కేసీఆర్‌కు వివరిస్తున్న దూదిమెట్ల బాలరాజుయాదవ్

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



పూజల్లో పాల్గొన్న డివిస్ డీజీఎం సుధాకర్, గ్రామస్తులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో చేపట్టిన ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం కొనసాగాయి. పూజల్లో భాగంగా మహాపూర్ణాహుతి, నిజస్వరూప దర్శనం, కుంట దర్శనం, నేత్రన్యాసం, కుంభదర్శనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివీస్ జీఎం పెండ్యాల సుధాకర్, కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ సర్పంచ్‌లు రమనగోని శంకర్, ఎర్రగోని నర్సింహ, ఊదరి నర్సింహ దివీస్ సీనియర్ అధికారి శివప్రసాద్, ఎర్రగోని లింగస్వామి, సత్తయ్య, మల్లేశం, శ్రీను, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి దేవాలయంలో

పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల గణేష్‌కుమార్, శంకరయ్య, శ్రీరాములు, రాము, గోవిందరాజు, రాములు, నర్సింహ, యాదయ్య, వెంకటేశం, శ్రీనివాస్, రామరాజు, కృష్ణరాజు, కాశేశ్వర్, రాజేందర్, శివశంకర్, శ్రీనివాస్, సుభాష్, చంద్రయ్య, రామచంద్రం పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు



రాజాపేట : దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : కొమ్మాయిగూడెంలో..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నెలకొల్పిన దుర్గాదేవి వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమయ్య, ధనమ్మ, ప్రవీణ్, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో వివేకానంద సెంటర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి వద్ద సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెంలో నెలకొల్పిన దుర్గాదేవి వద్ద సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.



భువనగిరిలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు పిల్లలతో కలిసి వస్తున్న మహిళలు



సీఎం కేసీఆర్ సభకు వస్తున్న ముస్లిం మహిళలు